# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 360 పేజీలు - 6 మంగళవారం 19 నవంబర్ 2024


## ఎసిబి వలలో పంచాయితీరాజ్ ఎఇ



**తొలి అక్షరం/గద్వాల,నవంబర్18:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటీక్యాల మండల పంచాయతీ రాజ్ ఏఈ పాండురంగారావు రూ.50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడు గ్రామంలో మైనారిటీ షాదిఖానా భవన నిర్మాణ పనులకు బిల్లులు చేయడానికి ఏఈ.. ఓ వ్యక్తి రూ.50 వేలు డిమాండ్ చేయగా ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పంచాయతీరాజ్ ఆఫీస్‌లో బాధితుడిని నుంచి ఏఈ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



# తెలంగాణకు పెట్టుబడుల జాతర!

- తరలివస్తున్న అంతర్జాతీయ ప్రాజెక్టులు
- తెలంగాణకు క్యూ కట్టిన 141 కంపెనీలు
- 35వేల కోట్ల పెట్టుబడులకు సన్నద్ధం
- 51వేల మందికి ప్రత్యక్ష ఉపాధి
- 1.5లక్షల మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు
- సీఎం రేవంత్, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చొరవ
- హైదరాబాద్‌లో సెమీ కండక్టర్ల యూనిట్
- హెల్కేర్ రంగంలో ఏఐ సమ్మిట్కు సన్నాహాలు
- అండర్ 18 స్టూడెంట్స్తో మాక్ అసెంబ్లీ
- సోషల్ మీడియాలో చిచ్చరపిడుగుల ముచ్చట్లు
- గురుకుల పాఠశాలలపై ప్రత్యేక నజర్
- కుళ్లిన కూరగాయాలు, దొడ్డు వడ్ల బియ్యం వద్దు
- ఎక్కడైనా వండివార్చినట్టు తెలిస్తే సీరియస్ యాక్షన్
- తెలంగాణలో మొదలైన కొలువుల జాతర
- ఏడాది ప్రజాపాలనలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్-18:** రేవంత్ సీఎంగా పగ్గాలు చేపట్టాక అటు అమెరికా, సౌత్ కొరియా పర్యటనలు చేపట్టారు. పెట్టుబడులే లక్ష్యంగా చేసిన ఈ పర్యటనలు ఏడాదిలోపే సత్ఫలితాలు ఇచ్చాయి. అందుకు నిదర్శనంగా భారీగా వచ్చిన పెట్టుబడులే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. లైఫ్ సైన్సెస్ రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చెందిన 141 కంపెనీలు ?35,820 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంతో 51వేల మందికి ప్రత్యక్షంగా, లక్షన్నర మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయి. **హెల్కేర్లో ఏఐ సమ్మిట్..** అమెరికా, జపాన్, జర్మనీ వంటి దేశాలకు చెందిన ప్రపంచస్థాయి కంపెనీలు హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ కేంద్రంగా తమ కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయి. ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించేందుకు అతి త్వరలోనే లైఫ్ సైన్సెస్ నూతన విధానాన్ని రేవంత్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోతోంది. కొత్తగా పెట్టుబడులు పెట్టిన 141 కంపెనీల్లో కొన్ని నిర్మాణాలు మొదలుపెట్టగా.. మరికొన్ని ఉత్పత్తి ప్రారంభించే దశలో ఉన్నాయి. ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కొత్త కంపెనీలకు హైదరాబాద్ కేంద్ర బిందువైంది. అంతే కాకుండా ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యే ఉద్దేశంతో జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో సమ్మిట్స్ నిర్వహిస్తున్నారు. హెల్త్‌కేర్, ఫార్మా రంగంలో ఏఐ ప్రాముఖ్యంపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో 18 తేదీన రాష్ట్ర ప్రభుత్వ ఏఐ ఇన్ హెల్త్‌కేర్ సమ్మిట్ నిర్వహించబోతోంది. **సీఎం ఆలోచన సూపర్...** నవంబర్ 14వ తేదీ.. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా SCERTలో పిల్లలతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లలను అభినందిస్తూనే.. 21 ఏళ్లకే ఎమ్మెల్యే పదవికి పోటీ చేసేలా వయసు కుదించాలని సూచన చేశారు. కాగా, సోషల్ మీడియాలో అండర్ 18

వివరాలు 2లో



# అప్పల కోసమే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

## కెసిఆర్ బాటలోనే అప్పులు చేస్తున్న రేవంత్ మరోమారు మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్-18:** కేసీఆర్, రేవంత్‌రెడ్డి రాజకీయాల్లో నైతిక విలువలు వదిలేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండి పడ్డారు. రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే ప్రయ త్నం చేస్తున్నారని వ్యాఖ్యానిం చారు. కేసీఆర్ రూ.7 లక్షల కోట్లమేర అప్పులు చేస్తే...రేవంత్ రెడ్డి ఏకంగా అప్పుల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో భారాస, కాంగ్రెస్ పార్టీలు దిగజారుడు రాజకీ యాలు చేస్తున్నాయని కిషన్‌రెడ్డి మరోమారు విమర్శించారు. గతంలో భారాస ప్రభుత్వం ఎలా ఉందో.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు కూడా అలాగే ఉందన్నారు. అదే రకమైన అవినీతి, గాలి మాటలు విని ప్రజలు విసిగి పోతున్నారన్నారు. రైతు భరోసా, రుణమాఫీ లేదు. పింఛన్లు పెంచుతామన్నారు.. ఒక్క రూపాయి పెంచలేదు, కొత్త పింఛన్లు ఇవ్వలేదు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. హామీలన్నీ ఆయన గాలికొదిలేశారు. పైగా మహారాష్ట్రలో నిర్వహిస్తున్న ప్రచారంలో తెలంగాణ సస్యశ్యామలం అయిందంటూ మాట్లాడుతు న్నారు. ఇంతకంటే అబద్దాలు

వివరాలు 2లో

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ



- సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?
- లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు
- గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు
- తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి
- భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది
- లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..
- ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్18:** మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో

వివరాలు 2లో

# ఈటల రాజేందర్, డీకే అరుణ, ఏలేటి మహేశ్వర్ రెడ్డి అరెస్ట్



**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్-18:** తెలంగాణ బీజేపీఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ అరెస్ట్ అయ్యారు. లగచర్ల బాధితులను పరామర్శించడానికి వెళుతున్న వారిని సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకొని నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.వీరితో పాటు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని సైతం మొయినాబాద్ వద్ద అడ్డుకొని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కాగా, లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకిస్తున్న రైతులు.. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన వికారాబాద్ కలెక్టర్‌పై, అధికారులపైన దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. మరోవైపు ఈ ఘటన సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లో జరుగడంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నది. అయితే తమపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారంటూ ఫార్మా బాధితులు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలిసి నేడు ఫిర్యాదు చేశారు. జాతీయ మానవహక్కుల కమిషన్‌లో కూడా రాష్ట్ర ప్రభుత్వంపైన, పోలీస్‌లపైన ఫిర్యాదు చేశారు.

# జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసిన లగచర్ల బాధితులు

**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్-18:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల ఫార్మా కంపెనీ బాధిత రైతు కుటుంబాల పోరాటం కొనసాగుతోంది. నిన్న ఢిల్లీకి చేరుకున్న బాధితులు సోమవారం ఉదయం జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిశారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో తమపై పోలీసులు జరిపిన దాడి గురించి జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు బాధితులు వివరించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తే తమ వారిని అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, లగచర్ల బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలబడింది. జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసేందుకు లగచర్ల బాధితుల వెంట ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, ఎంపీ వద్దిరాజు, మాజీ ఎంపీ మాలోతు కవిత, జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు వెళ్లారు.



# కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

- జనవరిలో పదవుల పందేరం
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి
- కార్యకర్తలకు పిసిసి చీఫ్ మహేశ్ సూచన






# తెలంగాణకు పెట్టుబడుల జాతర!

(మొదటి పేజీ తరువాయి)

చిచ్చరపిడుగులు చేసిన అల్లరి అంతా ఫుల్ హల్చల్ అవుతోంది.**గురుకులాలపై స్పెషల్ నజర్...** సాధారణంగా ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు అంటే పురుగుల అన్నం, నీళ్ల చారు, ఫుడ్ పాయిజన్ ఇవే సమస్యలు వస్తుంటాయి. అయితే.. రేవంత్ ప్రభుత్వం మాత్రం ఇలాంటివి రిపీట్ అయితే ఊరుకోబోమని స్పష్టం చేస్తోంది. బాలల దినోత్సవం సందర్భంగా ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు నాసిరకం భోజనం పెడితే జైలుకు పంపుతామని, దొడ్డు బియ్యం, కుళ్లిన కూరగాయలతో వండి పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కఠిన చర్యలు తీసుకుంటామంటున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు వారానికి రెండుసార్లైనా ప్రభుత్వ హాస్టల్స్లో పర్యటించాలనే రూల్ పెట్టారు.**కొలువుల జాతర...** ఎప్పటికప్పుడు పరీక్షలు పెట్టడం, ఫలితాలు ప్రకటించడం, ఆ వెంటనే నియామకాలు చేపట్టడం.. ఇదీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక కనిపిస్తున్న మార్పు. గత ప్రభుత్వ హయాంలోనే నోటిఫికేషన్లు రిలీజై.. రిజల్ట్స్ రాక, నియామకాలు లేక ఇబ్బంది పడుతున్న సమస్యలకు తాజా ప్రభుత్వం చెక్ పెడుతోంది. లేటెస్టుగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 ఫలితాలను వెల్లడించింది. 8,084 మందితో కూడిన తుది జాబితాను రిలీజ్ చేసింది. 2022 డిసెంబర్ 1వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్లో భాగంగా 8,180 పోస్టులకు గాను 9లక్షల 51 వేల 321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.**సిటీకి సెమీ కండక్టర్ ఇండస్ట్రీ...** తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం చూసి కంపెనీలు క్యూ కడుతున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూడా ప్లస్ అవుతున్నాయి. దీంతో అంతర్జాతీయ కంపెనీలు ముందుకు వస్తున్నాయి. తాజాగా అంతర్జాతీయ సెమీకండక్టర్ల కంపెనీ అలెగ్రో మైక్రోసిస్టమ్స్ హైదరాబాద్లో పరిశోధనాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి ముందుకువచ్చింది. ఈమేరకు ఆ కంపెనీ సీఈఓ టీమ్ సచివాలయంలో మంత్రి శ్రీధర్బాబుతో ఈనెల 15వ తేదీన భేటీ అయ్యింది. పలు ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీలకు సెమీ కండక్టర్లు సరఫరా చేస్తున్నట్లు అలెగ్రో ప్రతినిధులు మంత్రికి వివరించారు. అలెగ్రో పరిశోధనాభివృద్ధి సంస్థ ఏర్పాటుతో 500 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

## అప్పల కోసమే టాస్క్ఫోర్స్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటాయా? కాంగ్రెస్, భారాస తమ వైఫల్యాలు కప్పిపుచ్చు కునేందుకు ప్రయత్నిస్తున్నాయి.దేశంలో కాంగ్రె స్ మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉండి భ్రష్టు పట్టించిందని కిషన్రెడ్డి విమ ర్శి ంచారు. భాజ పా నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని భాజపా పోలింగ్ బూత్ కమిటీల నియామకం చేపట్టాలి. మళ్లీ మండల స్థాయి వర్క్షాపు లు ఉంటాయి. 22న ఢిల్లీలో జరగనున్న పార్టీ సంస్థాగత సమావేశాల్లో మండల, జిల్లా ఎన్నికల తేదీలు వస్తాయి. తెలంగాణలో గుత్తేదారులు ముందుకు రావడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో గ్రహించాలన్నారు.

## ఆక్రమణలను కూల్చిన హైడ్రా

**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్-18:**రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు మళ్లీ కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం మరిన్ని కూల్చివేతలను మొదలుపెట్టాయి. అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీలో 848 సర్వే నంబర్లో ఉన్న నిర్మాణాన్ని నేలమట్టం చేశాయి. భారీ యంత్రాలతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు అమీన్పూర్ పరిధిలోని పలు నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు సమీపంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కాగా, రహదారిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు.

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

(మొదటి పేజీ తరువాయి)

దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడు తున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజక వర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నా రన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో లేవనెత్తుతాం.. పార్లమెంట్లోనూ ఈ విషయం మాట్లాడాలని కోరుతామన్నారు. లగచర్ల బాధితుల తరఫున ఢిల్లీకి బీఆర్ఎస్ శ్రేణులందరికీ ధన్యవాదులు చెబుతున్నానన్నారు. న్యాల్కల్తో పాటు పలుచోట్ల భూముల విషయంలో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారని.. కందుకూరు, యాచా రంలో పర్యటించి రైతుల్లో కాంగ్రెస్ నేతల్లో విషం నింపారన్నారు. అదే 14వేల ఎకరాల్లో ఫోర్త్సిటీ, ఫార్మా విలేజీలను ఏర్పాటు చేస్తున్నారని, భూములు ఇవ్వకపోతే తొక్కుతామని సీఎం సోదరుడు అంటున్నాడని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇంత ఆందోళన జరిగితే రేవంత్ మహారాష్ట్రలో ప్రచారం చేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపుతున్నందుకు రేవంత్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఉద్దేశం మాకు లేదన్నారు.

# దూరదృష్టితో సర్వే చేపట్టాం: పొంగులేటి



**తొలి అక్షరం/హైదరాబాద్ :నవంబర్-18:** ఎంతో దూరదృష్టితో కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేను చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి చెప్పారు. అయితే, గత ప్రభుత్వం సమగ్ర సర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. మంచి ప్రతిపక్షంగా విలువైన సూచనలు ఇస్తే.. స్వీకరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పనిని కూడా కక్షపూరితంగా చేయడం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలోని నేతలు చేసిన అక్రమాలపై చట్టపరంగానే చర్యలుంటాయని మంత్రి పొంగులేటి తెలిపారు.

# కాంగ్రెస్లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

- జనవరిలో పదవుల పందేరం
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి
- కార్యకర్తలకు పిసిసి చీఫ్ మహేశ్ సూచన




**తొలి అక్షరం/సంగారెడ్డి,నవంబర్18:** కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నా రు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగ తం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నా రని.. తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలని సూచించారు.సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నా యన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుంద న్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని.. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి..మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని ఛాలెంజ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడని.. చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరని ఎద్దేవా చేశారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

**• కేటీఆర్‌ను హరీష్ రావు భయం వెంటాడుతుంది • కేటీఆర్ త్వరలోనే చిప్పకూడు తినడం ఖాయం • సన్న రకాల వడ్లకు క్వింటాకు 500 బోనస్ ఇచ్చిన ప్రభుత్వం**

**• సంబరాలు జరుపుకున్న రైతులు • ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు • ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**తొలి అక్షరం/హనుమకొండ,నవంబర్ 18 :** గతంలో ఉన్న ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం జఫర్గడ్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్న రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వడంతో రైతులు నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్ద పీట వేసి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న రకాల వడ్లకు క్వింటాకు 500 బోనస్ ఇవ్వడంతో రైతులు సంబరాలు జరుపుకుంటున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ రోజు స్వయంగా రైతులు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం అందించిన బోనస్ వివరాలను చెబుతూ ఉంటే సంతోషంగా ఉందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు పనికట్టుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కైనా 500 బోనస్ ఇచ్చినట్టుగా నిరూపిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామని అన్నారు. ఇప్పుడు జఫర్గడ్ వేదికనుండి కేటీఆర్ ని సూటిగా ప్రశ్నిస్తున్నాను మా పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్ముకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అందించింది. మీరు అన్న మాటకు కట్టుబడి రాజీనామా చేస్తారో లేదో ఆలోచించుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కాంగ్రెస్ ఏడాది పాలనలో 10 ఏళ్ల అభివృద్ధి చూపాలని అనడం బీఆర్ఎస్ నాయకుల మూర?త్వమే అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అధికారం కోల్పోయిన అక్కస్సుతో బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయల పంట రుణమాఫీ చేసామన్నారు. డిసెంబర్ నెలలో ఆధార్ కార్డు రేషన్ కార్డు సరిగా లేని, పేరు తప్పుగా నమోదైన, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ చేస్తాం అన్నారు. 2 లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న వారికి కూడా రూ. 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని త్వరలోనే అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రాబోతున్నాయని వెల్లడించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తొందరలోనే చిప్పకూడు తినడం ఖాయమని అన్నారు. కేటీఆర్ ను హరీష్ రావు భయం వెంటాడుతుందన్నారు. జైలుకు వెళ్తాను అన్న భయం కంటే వాళ్ళ బావ హరీష్ రావు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. హరీష్ రావు వేగంగా ప్రజల్లోకి వెళ్తున్నాడు, నా పరిస్థితి ఏంటి అనే భయంతోనే తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. అధికారం కోల్పోయిన అక్కసుతో ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తే ప్రజలు క్షమించరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ లు రాష్ట్ర ప్రభుత్వానికి, రైతు సంక్షేమానికి, పేద వర్గాల సంక్షేమానికి మంచి సలహాలు ఇవ్వాలని అవి స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం అన్నారు. శిథిలావస్థలో ఉన్న జఫర్గడ్ పి ఎ సి ఎస్ భవనం స్థానంలో కొత్త భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. పిఏసిఎస్ బిల్డింగ్ నిర్మాణ పనులకు కోటి రూపాయలు మంజూరు ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో రైతుల పండించిన పంటకు మద్దతు ధర లభించాలని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూనే సన్నాలకు 500 బోనస్ రైతుల ఖాతాలో జమ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం పైన నమ్మకం ఉంచి ఐకెపి, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కూడా తీసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.












## రామడుగు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**తొలి అక్షరం/రామడుగు, నవంబర్18:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోనిరామడుగు పోలీస్ స్టేషన్ నుసోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసివారికదలికలనుఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో రామడుగు పోలీస్ స్టేషన్ ఎస్సై వి.శేఖర్ తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతాంగానికి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : న్యూడెమోక్రసీ

**• రైతు పంట రుణాల మాఫీ పూర్తి స్థాయిలో జరగలేదు రెండు లక్షల రూపాయల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి • మూసీనది ప్రక్షాళన,హైడ్రా పేరుతో పేద ప్రజల ఇండ్లను కూల్చటం సరికాదు • తిరుమలయపాలెం పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర నేత ఆవునూరి మధు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 18:** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు రైతాంగానికి యావత్ ప్రజానీకానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నీటి మీద బుడగలాగనే మారిపోయాయి తప్ప ఆచరణలో అవి ఒకటి కూడా అమలయ్యే పరిస్థితి కనపడుతలేదు అని రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎంతో ఆశాజనకంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతుల పాలిట శాపంగా మారిందని ఇంతవరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని సగం కంటే ఎక్కువ మందిని రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని 31 వేల కోట్లు ప్రకటిస్తామని కేవలం 18 వేల కోట్లకే పరిమితమై రుణమాఫీ చేసిందని వారు అన్నారు. రైతాంగాన్ని పంటకు పెట్టుబడి కోసం రైతు బీమా రైతులకు భరోసాగా ఎకరానికి 7500 వేస్తామని చెప్పి ఇంతవరకు వేయలేదని, అంతేకాకుండా ప్రతి వరి గింజా ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొంటాది అని దానికి మద్దతు ధర ప్రకటిస్తామని చెప్పి అనేక వాగ్దానాలు చేసి రైతులకు కింటాకు 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ధాన్యాన్ని కొనుగోలులో చేసే విషయంలో ప్రభుత్వం చొరవ చూపకుండా నత్తనడకన సాగుతుందని వారు అన్నారు. ఒకపక్క పత్తి రైతులు మరోపక్క రెండు లక్షల రుణమాఫీ బాధితులు మరోపక్క మూసీ నది పరివాహక ప్రాంతాన్ని ప్రక్షాళన చేస్తున్నామని చెప్పి రేవంత్ రెడ్డి గారు పదేపదే మాట్లాడుతున్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో ఎక్కువ మంది ప్రజలు పేదవారే ఉన్నారని వారికి ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా హైడ్రా పేరుతో పవనాలను కూల్చివేయటాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందనీ పెట్టుబడిదారులు గాని, భూస్వాములు గాని, లేదు కార్పొరేట్ శక్తులు గాని ఆ మూసి నది పరివాహక ప్రాంతాలలో ఎవరు లేరు అని పేద ప్రజలను అనేక రకాలుగా వారి గృహాలను కూల్చివేయటం సరికాదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అఖిలభారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వై ప్రకాష్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందని గత ప్రభుత్వాలు సర్వేలు చేసి ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని ఆ సర్వే వలన ప్రజలకు ఎలాంటి ఉపయోగాలు లేవని అనవసరమైన సర్వేలు చేసి ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని వారు అన్నారు ప్రజల పట్ల రైతాంగం పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే గత పాలకులు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి ప్రజల మహిళా సంఘం (పిఓడబ్ల్యు)జిల్లా కార్యదర్శి జానకి జిల్లా నాయకులు సుభాహన్ పోలే పొంగు నాగయ్య, బ్రహ్మచారి, శ్రీనివాసరెడ్డి,లక్ష్మణ్, పట్టాభి, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ లో డిజిటల్ మీడియాదే హవా..!!

**• సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి..**
**• డిఎంజేయూ ఆవిర్భావ సభలో వెల్లడి..**





**తొలి అక్షరం/మహబూబాబాద్,(నెల్లికుదురు)నవంబర్ 18:** భవిష్యత్తులో డిజిటల్ మీడియా ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ ప్రజల పక్షాన నిలిచి హవా కొనసాగిస్తుందని,ప్రముఖ సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ధీమావ్యక్తం చేశారు.ఇటీవల డిఎంజేయూ ఆవిర్భావ సభ జిల్లా కేంద్రంలో ని సుప్రభ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, డీజే ఎం యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ, మీడియా అంటే గుత్తాధిపత్యం లో నడుస్తున్న వ్యవస్థ అని సమాజంలో నెలకొన్న నేపథ్యంలో దానికి భిన్నంగా సోషల్ మీడియా కామన్ మ్యాన్ సామాన్య జీవితాలను,కష్టసుఖాలను సమాజంలో వెలికి తీసే మీడియా అని ప్రజల్లో చైతన్యం చేయవలసిన అవసరం ఉందన్నారు. డిజిటల్ మీడియా సమాజంలో ప్రముఖ పాత్ర పోషించవలసిన అవసరం ఉందని, దానికి అనుగుణంగా జర్నలిజంను తయారు చేయవలసిన గురుతుల బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పేదోడి గొంతుక డిజిటల్ మీడియా పనిచేస్తుందని ప్రజల పక్షాన నిలిచి పనిచేయాలన్నారు. అక్రిడేషన్లతో మనకు పనిలేదని అక్రిడేషన్ లే మనకు దగ్గరకు వస్తాయని, జర్నలిస్టు అనేవాడు ప్రజల పక్షాన నిలబడినప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. డీజే ఎం యూ జిల్లా రాష్ట్ర దేశస్థాయిలో పటిష్టమైన సమాచార వ్యవస్థ కొరకు ప్రతి జర్నలిస్టు ప్రణాళిక బద్ధంగా సంఘం అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. **స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి వ్యక్తి జర్నలిస్టే...: తెలంగాణ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ దేశాయి కరుణాకర్ రెడ్డి..**నేటి సమాజంలో సోషల్ మీడియా శిరవేగంతో దూసుకుపోతున్న తరుణంలో స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి వ్యక్తి జర్నలిస్టు అనడంలో సందేహం లేదని, తెలంగాణ సోషల్ మీడియా ఫోరం కన్వీనర్ దేశాయి కరుణాకర్ రెడ్డి అన్నారు. డి ఎం జే యు ఆవిర్భావ సభ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ, నేటి కాలంలో డిజిటల్ మాధ్యమం చాలా వేగంగా దూసుకెళ్తుందని జాన్ విన్సెంట్ హటానా సోఫ్ ఒక అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త మొదటి ఎలక్ట్రానిక్ డిజిటల్ కంప్యూటర్ ను కనిపెట్టిన ఘనత దక్కిందని, ప్రజాస్వామ్యానికి శాసన కార్యనిర్వాహక న్యాయ వ్యవస్థలను మూలస్తంభాలుగా చెప్పుట జరుగుతుందని అందులోకే వాటితోపాటు మీడియాను నాలుగో స్తంభంగా పరిగణించడం జరిగిందని ఈ మీడియాలో భాగమైన జర్నలిజం ఇతర వృత్తుల కంటే భిన్నంగా ఉంటుందని పొద్దున్నే చదివే న్యూస్ పేపర్, న్యూస్ ఛానల్లో వచ్చే తాజా వార్తలు ఇంటర్నెట్ వచ్చే వార్తా కథనాలు కవరేజీలు వాటివన్నీ జర్నలిజానికి చెందిన విభిన్న రూపాలు ,అయితే ప్రస్తుతం డిజిటల్ జర్నలిజానికి ఆదరణ పెరుగుతుదానున వినూత్న రిపోర్టింగ్ రంగంగా మారిందని ఆన్లైన్ మాధ్యమం ద్వారా వార్తా కథనాలు ప్రదర్శించే ప్రక్రియ ఇందులో ఉంటుందని విద్యా రాజకీయ ఆర్థిక వినోదం వాతావరణం క్రీడలు కథనాలు వంటి అన్ని అంశాలు డిజిటల్ జర్నలిజం కవర్ చేస్తుందని డిజిటల్ జర్నలిజంలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టుగా గుర్తించి వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకులు ఎంపెల్లి ముతేష్, జాతీయ నాయకులు ఏనుగు మల్లారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కె రాజేంద్రప్రసాద్, జాతీయ నేతలు చంద శ్రీనివాస్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ నాయకులు సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కడమంచి చెన్నయ్య, కేతుజూ వెంకటాచారి, డాక్టర్ మంద వేణుగోపాల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్ణ కుమార్, గూడాల సునీల్ చంద్ర, రాష్ట్ర నాయకులు యారా సాంబయ్య, స్థానిక నాయకులు పోరండ్ల లక్ష్మయ్య, అమీర్ ,ఏకాంతం, ముఖేష్, కిషన్ రావు శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థుల వీరంగం

**• అమ్మాయిలను స్కూలు పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు**





**తొలి అక్షరం/నర్సింహులపేట నవంబర్ 18:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కిటికీలు పగలగొట్టి ఉపాధ్యాయులపై అనుచితంగా ప్రవర్తించిన తీరు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..వివరాల్లోకి వెళితే ఈనెల 14న బాలల దినోత్సవం రోజున ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న ముగ్గురు విద్యార్థులు పాఠశాలకు ఉదయం హాజరు కాకుండా.. సాయంత్రం 3గంటలకు వచ్చారు.. ఈ వేళకు ఎలా వస్తారని ప్రధానోపాధ్యాయులు ప్రశ్నించగా.. వెళ్ళిపోయి కొద్దిసేపటి తర్వాత వెనక వెట్కపు నుంచి కిటికీ తలుపు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు..ఎలా వచ్చారని వ్యాయామ ఉపాధ్యాయుడు గట్టిగా మందలించడంతో వెళ్లిపోయారు..అనంతరం పాఠశాల సమయం ముగిశాక వ్యాయామ ఉపాధ్యాయుడు ఇంటికి వెళుతుండగా ఆయన వెంటే ఒకే మోటార్ సైకిల్ పై ముగ్గురు వస్తూ మమ్మల్నె అంటావా అని ఎదురు తిరిగి అటకాయించడంతో చేసేదేమీ లేక ప్రధానోపాధ్యాయుడితో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ సురేష్ వారిని తీసుకువచ్చి కౌన్సిలింగ్ చేసి పంపించినట్లు సమాచారం..ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి మరుసటి రోజు పాఠశాలకు విద్యార్థులు రావద్దని నేరుగా పరీక్షకే హాజరు కావాలని క్రమ శిక్షణ చర్యలతో సాగనంపారు.నేరుగా తరగతి గదిలోకే సెల్ ఫోన్లు తీసుకువచ్చి విద్యార్థులు నానా హంగామా సృష్టిస్తున్నారని..ఏమైనా ఉపాధ్యాయులు మందలిస్తే నన్నే కొడతవా అని.. విద్యార్థులను కొట్టే హక్కు మికెక్కడిదని ఎదురు ప్రశ్నిస్తున్నారని.. చెబితే ఒకటి.. చెప్పకుంటే ఒకటి అని ఉపాధ్యాయులు తర్జనభర్జన పడుతున్నారు.. ఏది ఏమైనా విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. తల్లిదండ్రుల సమావేశాలకు ముఖ్యంగా హాజరుకావాలని..తమకు సహకరించాలని సెల్ ఫోన్ లు ఇవ్వకూడదని ఉపాధ్యాయులు కోరుతున్నారు.ఇలా ఒక నర్సింహులపేట మండలంలోని ఒక్క ఆదర్శ పాఠశాలలోనే కాకుండా జిల్లావ్యాప్తంగా ఉన్న కొన్ని ఆదర్శ పాఠశాలల్లో ఇదే తరహా సంఘటనలు జరుగుతున్నాయి.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పర్యవేక్షించాలని పలువురు కోరుతూ.. విద్యార్థుల ప్రవర్తనను తల్లిదండ్రులకు తెలియజేయాలని తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.ఇలా జరగడంతో ఆడపిల్లల తల్లిదండ్రులు ఆదర్శ పాఠశాలకు తమ పిల్లలను పంపించడానికే జంకుతున్నారని ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి పర్యవేక్షించాలని పలువురు కోరుతున్నారు.

## నూతన వధూవలను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని సూరిపల్లి గ్రామానికి చెందిన వద్ది స్వరూపశ్రీనివాస్ పటేల్ ల కుమారుడు శ్రీకాంత్ పటేల్ మౌనిక ల, రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ పి ఎ సి ఎస్ చైర్మన్ మారం రాము, మరియు బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ధారావత్ శివరాం, మాజీ ఎంపిటిసి కొంకాల శ్రీను, బోళ్ళ కుమార్ స్వామి, గునిగంటి కటయ్య, దుండి శ్రీనివాస్, రాగుల శ్రీనివాస్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగసభను విజయవంతం చేయండి



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 18:** వరంగల్ జిల్లా కేంద్రంలో జరగబోయే ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరనైనది .19/11/2024 న జరగబోయే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారు. కావున నర్సంపేట నియోజకవర్గ, నెక్కొండ మండలలోని ప్రతి గ్రామ,మండల డివిజన్ గ్రామాల నుండి అత్యధికంగా మహిళలు అధికసంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్ ఎస్ యూ ఐ టీమ్ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకుతూ ఈ సభను విజవంతం చేయాలనీ కోరుకుంటున్నాను. సమయం:- మధ్యాహ్నం 3 గంటలకు .మీ.సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి టీపీసీసీ మెంబర్.

## శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం



**తొలి అక్షరం/ఘనపురం:** భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలం/ శ్రీ నాగలింగేశ్వర స్వామి (రెడ్డిగుడి) దేవాలయం వద్ద కార్తిక మాసంను పురస్కరించుకొని ఈ నెల 25/11/2024 చివరి సోమవారం సందర్భంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకను సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నారు. కళ్యాణ దాతలు మోటపోతుల రవీందర్ సరిత.ఈ కల్యాణ వేడుక అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం ఉంటుంది కావున గణపురం గ్రామ ప్రజలు అందరూ కూడా ఈ 25వ(సోమవారం రోజు)తారీకు రోజున శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని వీక్షించి స్వామివారి అన్నదానంలో భాగస్వామ్యులై శ్రీ నాగలింగేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

## నెక్కొండలో నిలిచిన పత్తి కొనుగోలు ఇబ్బందులు పడిన రైతులు

**తొలిఅక్షరం/నెక్కొండ , నవంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో సీసీఐ సి పి ఓ ని ఇక్కడనుండి బదిలీ చేయడం జరిగినది నెక్కొండ మరియు నర్సంపేట సెంటర్ కు కొత్త ఇంచార్జి ని పంపుచున్నారు, మంగళవారం రోజు కూడా సీసీఐ కొనుగోలు బంద్ ఉండగలదని సీ%ం%సీ ఐ డైరెక్టర్ జనరల్ మేనేజర్ వరంగల్ వారు తెలియజేసినారు,కావున రైతుసోదరులు మంగళవారం రోజు అనగా తేదీ 19 /11/ 2024 న సీసీఐ అమ్మకం నిమిత్తం మీ పత్తి ని నెక్కొండ తీసుకరాకూదని తెలియజేస్తున్నాను



# తూఫాన్ బాధితులను తక్షణమే ఆదుకోవాలి

**● తెగిన చెరువులు కుంటలు పునర్నిర్మాణం చేపట్టాలి ● తహసిల్దార్‌కు వినతి ● సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ,బి. అజయ్ సారథి రెడ్డి**






**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 18:** తూఫాన్ బాధితులను, తెగిన చెరువులు,కుంటలను పునర్నిర్మాణం చేపట్టి వెంటనే ఆదుకోవాలని సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి బి విజయ సారథి రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం నెల్లికుదురు మండలంలో తెగిన అన్ని చెరువులు ,కుంటలను తక్షణమే పుననిర్మానం చేయాలని, నష్టపోయిన రైతులను మత్స్య కార్మికులను ,ఇల్లు కోల్పోయిన పేదలను తక్షణమే ఆదుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పలు సమస్యల పై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలనే పద్యంలో మండలంలోని రాజుల కొత్తపల్లి చెరువు రావిరాల చెరువు,ఆలేరు చెరువు తెగి చెరువుల కింద ఉన్న వేలాది పంటలు నష్టపోయరని,ఈ చెరువుల కింద వేలాది పంట పండే అవకాశం ఉన్నందున వీటిని వెంటనే పునర్నిర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రులు వచ్చి సందర్శించిన ఇంతవరకు అధికారులుపట్టించుకోకపోవడం బాధాకరమన్నారు ఈ జిల్లాకు ముఖ్యమంత్రి కూడా పర్యటించి కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి జిల్లాలోని దిగిన చెరువుల అన్నింటిని వెంటనే పునర్నిర్మాణం చేయాలని ఆదేశించిన అధికారులు ఇంతవరకు పనులు చేపట్టలేదని అరోపిస్తు,ముఖ్యంగా రావిరాల గ్రామంలో తెగిన చెరువుతో గ్రామంలో 130 ఇండ్లు కూలిపోయి పూర్తిగా ధ్వంసం అయిపోయాయనీ ఇంతవరకు వారికి న్యాయం చేయలేదన్నారు . వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రావిరాల గ్రామ ఇల్లు కోల్పోయిన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు, భారీ వర్షాల నేపథ్యంలో వేలాది పంట పొలాల్లో ఇసుక మేట వేసి వ్యవసాయం చేయడానికి పంట పొలాలు ఇబ్బందిగా మారాయి అన్నారు వాటిని వెంటనే ప్రభుత్వం ఇసుకమేటలను తొలగించి సేద్యానికి ఉపయోగపడే విధంగా పంట పొలాలను తయారు చేసి రైతులకు అప్పగించాలని కోరారు నష్టపోయిన రైతాంగానికి అధికంగా రుణం అందించి ప్రభుత్వం సహాయం చేయాలన్నారు ముఖ్యంగా తెగిన చెరువుల కింద వేలాది పంటలు పండించుకొని ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న రైతులను ఆదుకోవాలని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పనులు చేసి ఇష్టా రీతిన చెరువులు నిర్మించారన్నారు అవి ధ్వంసం ఐపోయాయన్నారు.ఇప్పటికైనా కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నెల్లికుదురు మండలంలోని ఆలేరు రాజుల కొత్తపల్లి రావిరాల చెరువులను పునర్నిర్మానం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ భారీ వర్షాల నేపథ్యంలో పూర్తిగా మత్స్య కార్మికులు కోళ్ల ఫామ్ యజమానులు తీవ్ర నష్టం జరిగిందన్నారు వారికి కూడా ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.స్పందించిన తహసిల్దార్ తెగిన చెరువులను పునరుద్ధరణ చేయడంలో ప్రభుత్వంతో మాట్లాడి తగిన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మహబూబాబాద్ నియోజకవర్గ కార్యదర్శి బి .అజయ్ సారథి రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వరిపల్లి వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి బైస స్వామి, సహాయ కార్యదర్శులు తుటీ వెంకటరెడ్డి చిర్ర సత్యనారాయణ చిర్ర వెంకన్న, పెరుగు కుమార్ ,రేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మాలోతు రవీందర్, బర్రె వెంకన్న ,చీకటి సోమయ్య, రఫీ, పెద్ద పోయిన బిక్షం, కొట్టి లక్ష్మి, సలీం,, గుంటోజు పద్మ, ఉమా, బక్కమ్మ ఉప్పలమ్మ, నీలం శ్యామల్, వెంకన్న సాయిలు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఆటో మేటివ్స్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో న్యూ డిజైర్ కారు ఆవిష్కరణ

**ముఖ్యఅతిథిగా తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్18:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఆదర్శ ఆటో మోటివ్స్ షో రూమ్ లో నూతనంగా మారుతీ నుండి వెలువడిన డ్యాజలింగ్ డిజైర్ కారుని సోమవారం ముఖ్యఅతిథిగా విచ్చేసి తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. తొర్రూర్ లో ఆదర్శ ఆటో మోటివ్స్ బ్రాంచ్ ద్వారా అనేకమంది కస్టమర్లకు మారుతి సేవలు అందించడం అభినందనీయమన్నారు.రానున్న రోజులలో కొత్తగా వచ్చిన డిజైర్ కార్ అత్యధిక కొనుగోలు కావాలని ఆకాంక్షిస్తున్నానని కస్టమర్లకు కూడా ఈ కారు అత్యధిక సేఫ్టీకి సంబంధించిన ప్రత్యేకతలు రూపొందించిందని తెలిపారు. తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ గుగులోతు శంకర్, ఆదర్శ వరంగల్ సేల్స్ మేనేజర్ రేణుకుంట్ల అశోక్, తొర్రూర్ మేనేజర్ చిట్టిమల్ల మహేష్, మరియు స్థానిక బ్యాంకు మేనేజర్స్ షోరూం సిబ్బంది కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ ఏఎంసీ చైర్మన్‌గా నియమింపబడిన హనుమాండ్ల తిరుపతి రెడ్డినీ సన్మానించిన మహబూబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ధర్మారపు నాగయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 18:** ఇటివలి కాలంలో తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ గా నియమింపబడిన అనుమాండ్ల తిరుపతి రెడ్డి ని మహబూబాద్ జిల్ల ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగయ్య ఆధ్వర్యంలో సోమవారం ఐకెపి సెంటర్ ప్రారంభించడానికి చర్లపాలెం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా సన్మానించడం జరిగింది.సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, ,మాజీ ఉపసర్పంచ్ ధర్మారపు వెంకయ్య, వీర వెంకులు, ప్రవీణ్ వాసు రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రామచంద్రు, మహేష్, చర్లపాలెం రైతులు పాల్గొన్నారు.

# మేయర్ నివాసంలో కులగణన



**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి నవంబర్ 18:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన కార్యక్రమంలో భాగంగా సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ నివాసంలో సిబ్బంది సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు అడిగిన ప్రశ్నలకు మేయర్ అమర్ సింగ్ కుటుంబ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. సమగ్ర కులగణన సర్వే కార్యక్రమం అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కోసమే సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కుటుంబ సభ్యులు, సూపర్ వేజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ సభను సక్సెస్ చేద్దాం

**● నేడు హన్మ కొండ లో విజయోత్సవ సభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి ● పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు మహిళలు తరలిరావాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 18:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవ సభను సక్సెస్ చేద్దాం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. నేడు హన్మకొండ పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరపతలపెట్టిన ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని, ఇట్టి సభకు పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు తరలిరావాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మొదటి సభ హన్మకొండ లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యేతెలిపారు. కావున, పాలకుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు, గ్రామపార్టీ అధ్యక్షులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలుపు ఖాయం

**- కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు మాలతి రెడ్డి**



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్18:** జార?ండ్, మహారాష్ట్ర సహా వివిధ రాష్ట్రాలలో జరగనున్న ఎన్నికలలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం ఖాయమని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మాలతి రెడ్డి.అన్నారు. సోమవారం తొలి అక్షరంతో ఆమె మాట్లాడుతూ బీజేపీ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు నమ్మరని తెలిపారు. దేశాన్ని,రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడగలిగే శక్తి కాంగ్రెస్ కు మాత్రమే ఉందని తెలియజేశారు. బిజెపితోపాటు ప్రజా వ్యతిరేక శక్తులను ఎండగడుతూ మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు నిర్వహిస్తున్న ప్రచారానికి అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. దేశ ప్రజలు భావి ప్రధానిగా 2029లో రాహుల్ గాంధీని చూడాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో జరిగే స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్,బిజెపి లకు భంగపాటు తప్పదన్నారు. కాంగ్రెస్ దేశ ప్రజలకు సురక్షితమైన భద్రతను పరిపాలనను అందించే సత్తా ఉన్న కాంగ్రెస్ పార్టీ అని ఆమె తెలిపారు.

# సీనియర్ జర్నలిస్టు చంద్రమౌళికి చేయూత..!!

**చంద్రమౌళి త్వరగా కోలుకోవాలి.. కాంగ్రెస్ సీనియర్ నేత కాసం రంజిత్ రెడ్డి**



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్18:** ఇటు వల ఆనారోగ్యానికి గుర్రై చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు చంద్రమౌళినిజిల్లా కాంగ్రెస్ జిల్లా నాయకులు కాసం రంజిత్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్త పెల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పెరుమాళ్ళ చంద్రమౌళి అనారోగ్యానికి గురియై నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా, విషయం తెలుసుకొని,చికిత్స విధానన్ని అడిగితెలుసుకున్నారు . ఈ సందర్భం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెలికితిస్తూ ఎంతో నీతి నిజాయితీ, సమాజంలో జర్నలిస్టుగా కొనసాగుతున్న తరుణంలో చంద్రమౌళి అనారోగ్యానికి గురి కావడం చాలాబాధాకరమన్నారు. చంద్రమౌళి త్వరగా కోలుకొని మళ్లీ జర్నలిజం వృత్తిలో రాణించాలని ఆకాంక్షించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన తానున్నానంటూ మనోధైర్యం కల్పించారు. మీకు ఏ ఆపద వచ్చిన అత్యవసర సమయంలో నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.

# సీఎం సభా ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రులు...

**తొలి అక్షరం/హనుమకొండ:** రేపు సిఎం రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న ఇందిరా మహిళా శక్తి సభ ఏర్పాట్లను మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీమతి కొండ సురేఖ ,ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డితో కలిసి పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యేలు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణితోకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ రఘురాంరెడ్డి



**తొలి అక్షరం/తిరుమలయపాలెం నవంబర్18:** ఖమ్మం రూరల్: ఏదులాపురం సొసైటీ పరిధిలోని కాచిరాజు గూడెం గ్రామపంచాయతీ వాల్యా తండాలో ఇందిరా క్రాంతి పథం (ఐకే పీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి ధాన్యం తేమ శాతాన్ని, కాంటాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కొనుగోళ్లు వేగంగా నిర్వహించాలని అన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ బాబు, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కొండాపురం శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు.. తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగోమ్ములు ప్రవీణ్ రావు



**తొలి అక్షరం/పెద్దవంగర, 18:** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామం లో దంతాలపల్లి సమ్మయ్య,ఎల్లయ్య తల్లి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది, అలాగే శివరాత్రి నరేష్,తాటిపాముల శ్రీను,మేకల సోమక్క గార్లు అనారోగ్యంతో ఆసుపత్రి నందు చికిత్స తీసుకొని ఇంటికి తిరిగి వచ్చిన అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అందుబాటులో లేని కారణంగా ఈరోజు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మాజీ ఎఫ్ ఎ సి ఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్,రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ తంగెళ్లపల్లి మల్లికార్జున చారి,మాజీ వార్డు సభ్యులు చిలసాని మల్లేష్,ఎర్రగొర్ల రమేష్,బొల్లు స్వామి,దండుగల ఎల్లయ్య,చట్టు యాకన్న,పాక అనిల్,వెల్మ బీరన్న,శివరాత్రి వెంకటేష్,కేశబోయిన అజయ్,బొల్లు ఊశయ్య, దంతాలపల్లి జనార్ధన్. తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

- కురవి ఆర్ఐకి వినతిపత్రం అందజేత



**తొలి అక్షరం/కురవి, నవంబర్18:** కురవి మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ,గిరిజన సంఘం, ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీసులో ఆర్ ఐ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు, మాలోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 9వేల మంది దళిత పిల్లలు ,6 వేలమంది గిరిజన పిల్లలు చదువుకుంటున్నారని అన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 175 కోట్లు చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థుల పట్ల తీవ్ర వివక్ష పాటిస్తున్నదని ఆరోపించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 8నెలలు చెల్లించకపోగా ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా చెల్లించకపోవడం బాధ్యతారహిత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి ,భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ 175 కోట్ల రూపాయలను చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని లేకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని పూనుకుంటామని ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీలు హెచ్చరించాయి.రాష్ట్రంలో గిరిజన, దళిత విద్యార్దులు ఉన్నత విద్యలో రాణించాలని దృక్పథంతో కార్పోరేట్ విద్యను అందించాలని తీసుకుని గత 20 సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన ఈ స్కీం ద్వారా వేలాదిమంది విద్యార్థులు తమ చదువులు చదువుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు మాలోత్ కిషన్ నాయక్, భాస్కర్, ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు,కొలిపాక వీరేందర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగసభను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 18:** వరంగల్ జిల్లా కేంద్రంలో జరగబోయే ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ .మంగళవారం జరగబోయే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారు. కావున నియోజకవర్గ మరియు ప్రతి మండలలోని ప్రతి గ్రామ,మండల డివిజన్ గ్రామాల నుండి అత్యధికంగా మహిళలు అధికసంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకుతూ ఈ సభను విజవంతం చేయాలనీ కోరుకుంటున్నాను. సమయం:- మధ్యాహ్నం 3 గంటలకు . మండలం నుండి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# రైతుల అభ్యున్నతే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- వరంగల్ జిల్లా నెక్కొండ మార్కెట్‌లో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి




**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 18:** నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఐకెపి కి చెందిన భాగ్యలక్ష్మి గ్రామైక్య సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంను నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్టం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యానికి సరైన మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని, అలాగే సన్న వడ్లకు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ కూడా 2 రోజుల్లో అందిస్తుందని పేర్కొన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని నెక్కొండ మార్కెట్లో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని, రైతులందరూ ప్రభుత్వం తెలియజేసిన విధంగా తేమశాతం ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. ఐకెపి అధికారులు, భాగ్యలక్ష్మి వివో కు సంబంధించిన ప్రతినిధులు ప్రతిరోజు సకాలంలో రైతుల ధాన్యానికి కాంటాలు పెట్టించాలని, వెంటనే వారికి సంబంధించిన డబ్బులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో అందే విధంగా చూడాలని కోరారు. అలాగే ధాన్యాన్ని ప్రతిరోజు ఎప్పటికప్పుడు లారీల ద్వారా సంబంధిత మిల్లులకు చేరవేయాలని , రైతులకు బస్తాలు అందివ్వాలనిలి కోరారు.తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి గా ఉంటూ,రైతుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఎస్సై మహేందర్ , ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ , సిసి రవిందర్, మార్కెట్ సెక్రటరీ కృష్ణ మీనన్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, ఎండి ఖలీల్,బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య,భాగ్యలక్ష్మి, వి, ఓ, అధ్యక్షురాలు రాసమళ్ల శ్రీదేవి, వి, ఓ, ఏ ల మండల అధ్యక్షుడు యకాంబ్రం,వి, ఓ,ఏ లు కొంకాల సతీష్,పెండ్యాల శ్రీలేఖ,మార్కెట్ సిబ్బంది భాస్కర్,పెండ్యాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామా రపు శిరిషరాము, కక్కెర్ల రాధిక, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు కె వి సుబ్బారెడ్డి,రావుల మధుకర్ రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, గుంటుపల్లి ప్రభాకర్, తాళ్లపల్లి భాస్కర్, వనం యకాంతం,ఎండి హమీద్,ఎండి అఫ్జల్, మహిళలు, మార్కెట్ దడ్వాయి లు,హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 18:** పిఎసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం చర్లపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి మరియు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు ప్రారంభించారు.వారు మాట్లాడుతూ.. ప్రతి రైతుకు అండగా ఉంటూ వినియోగదారులకు న్యాయం చేస్తానని అదేవిధంగా దళారీ వ్యవస్థని అరికట్టడానికి కృషి చేస్తానని అన్నారు. రైతు శ్రేయస్సు ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈవో వెలుగు మురళి కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కాంగ్రెస్ కార్యకర్తలు,రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో గెలిసేది కాంగ్రెస్ పార్టీనే: మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**తొలి అక్షరం/గోదావరిఖని: నవంబర్18:** మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా రాజురా నియోజకవర్గంకు వెళ్తూ మార్గమధ్యంలో సోమవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తో కలిసి బ్రేక్ ఫాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ, బిజెపి-బిఆర్ఎస్ నాయకులది ఢిల్లీలో గస్తీ - గల్లీలో కుస్తీ అన్నట్టు ఉందన్నారు. కేటీఆర్ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయద్దని అంటున్నారని, అంటే పరోక్షంగా బీజేపీకి ఓటు వేయమన్నట్లే కదా అన్నారు. బీజేపి కి దోస్తీ ఎవ్వరు తెలంగాణ లో బి.ఆర్.ఎస్ పార్టీయే కదా... బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి అవగాహన ఉందా లేదో తెలియడం లేదు.. ఎందుకంటే పదే పదే కేటీఆర్ అక్కరుకురాని ఆరోపణలు తరచూ కాంగ్రెస్ పార్టీ మీద చేయడం చేస్తున్నారు. గత 10 సంవత్సరాల మీ ప్రభుత్వ పాలనలో బీజేపీ పార్టీకి తెలంగాణ లో అండదండలు అందించిన తెలంగాణ ద్రోహులు మీరు కదా అని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 19:** డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్1 డాక్టర్ రామచంద్రనాయక్ కృషి మేరకు వంతడుపుల గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కమటం వెంకన్న చేతులమీదుగా గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు.. ఈ కార్యక్రమంలో యాకయ్య. శ్రీనివాస్ రెడ్డి.

# హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా మారగాని కృష్ణ నియామకం



**తొలి అక్షరం/కేసముద్రం,నవంబర్ 19:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా మహబూబాద్ జిల్లా కేసముద్రం స్టేషన్ కు చెందిన మారగాని కృష్ణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు రాష్ట్ర న్యాయ సంబంధాల శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాదంగ్ పేట్, షాద్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లకు హైకోర్టు న్యాయవాదిగా ఆయన వ్యవహరించనున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2005నుంచి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాద వృత్తి లో కొనసాగుతున్నారు. స్టాండింగ్ కౌన్సిల్ గా నియామకం కావడం పట్ల కేసముద్రంలో పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# దాహంతో వెళ్లి అకేరు వాగులో ఎద్దు మృతి



**తొలి అక్షరం/పెద్ద వంగర, 18:** మండల కేంద్రంలోని గల పోచారం గ్రామంలో కాలేరు ముఖేష్ అనే రైతు తన వ్యవసాయ భూమిలో పని చేసుకుంటూ ఉండగా దాహంతో దగ్గరలో ఉన్న గొట్టిపర్తి శివారున అకేరు వాగులో దాహం తీర్చుకోవడానికి తన ఎద్దు లోపటికి వెళ్లడంతో వెనకకు తిరిగి రాలేను పరిస్థితిలో నీటిలో మునిగి చనిపోవడం జరిగింది కాయ కష్టం చేసుకునే రైతు కన్నీరు పెట్టుకున్నారు తన ఎద్దు వ్యవసాయ పనులకు ఎంతో ప్రాముఖ్యమని కాలేరు ముఖేష్ తన ఆవేదనను తెలియజేశారు ప్రభుత్వము తక్షణమే రైతుకు సహాయం చేయాలని వేడుకున్నారు.

# ఘనంగా కార్తీక సోమవారం రుద్రాభిషేకాలు

**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆర్థిక మాసంలో సోమవారం పరమశివుడికి ప్రీతికరం కావడంతో భక్తులు పంచామృత రుద్రాభిషేకాలు చేయడానికి ఆసక్తి చూపారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. శివార్చనలు ,బిల్వార్చనలు సాగాయి. శివనామస్మరణతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. భవాని పార్వతి పరమేశ్వరులను భక్తిశ్రద్ధలతో కొలిచి మొక్కులు చెల్లించుకున్నారు.

